# అనుభవం...



## తమ జీవనజ్యోతికి దృష్టి


తండ్రి, బంధువుతో నీమా

రెండేళ్ళ క్రితం విఫలమైన రెటినా వేర్పాటు శస్త్రచికిత్స ఫలితంగా సోమాలియాకు చెందిన చిన్నారి నీమా ఎల్మి సైద్ తన కుడికంటి చూపు పూర్తిగా కోల్పోయింది. ఎడమకంటిలో అటువంటి లక్షణాలు కనబడినప్పుడు ఆమె కుటుంబం చాలా ఆందోళన చెందారు. ఈ సారి పాపకు అత్యుత్తమమైన చికిత్స కావాలనుకున్నారు. "సోమాలియాలో ఒక డాక్టర్ మిత్రుడు ఎల్విపిఇఐలో చికిత్సకై మమ్మల్ని ఒప్పించారు. డా పద్మజాకుమారి రాణితో మేము సంప్రదించి, ఈ ఆసుపత్రిలో క్రమబద్ధమైన పద్ధతిని చూసినప్పుడు మా భయాలన్నీ తొలగిపోయాయి" అన్నారు నీమా బంధువు మొహమ్మద్ సలాహ్. 2016 నవంబర్ 3వ తేదీన నీమాకు విజయవంతంగా రెటీనా వేర్పాటు శస్త్రచికిత్స జరిగింది. ఆమె పురోగమిస్తున్నది కూడా. నీమా అంధత్వ జీవితం గడపనవసరం లేదనీ, తన చదువు కొనసాగించగలదనీ తెలుసుకున్న ఆమె కుటుంబం సంతోషానికి అవధులు లేవు. "భవిష్యత్తు సంప్రదింపులకోసం ప్రతిసారీ మేము భారతదేశానికి రానవసరం లేకుండా ఎల్విపిఇఐలో శిక్షణపొంది, కెన్యాలో ఉన్న ఒక నిపుణుడితో డా రాణి మమ్మల్ని అనుసంధించారు కూడా. ఇది మేము కోరుకున్నదానికన్నా అధికమే!" అని సంతోషంగా అన్నారు ఆమె బంధువు.

## మా బాబు ఇప్పుడు ప్రపంచపు రంగులను, దృశ్యాలను చూడగలుగుతున్నాడు



మా బాబు పాట్నాగర్‌లో ఆరోగ్యంగా జన్మించాడు. కానీ బాబు పుట్టిన 12 గంటల తరువాత ఆపకుండా ఏడుస్తూ, పాలు తాగలేదు. మరుసటిరోజు ఫిట్ వచ్చింది, డాక్టర్ బాబుకు ఆక్సిజన్ పెట్టారు. మా బాబు మూర్ఛలను అదుపుచేయడానికి ప్రత్యేక సంరక్షణకొరకు అనేక ప్రయత్నాలు మొదలయ్యాయి – బాలంగిర్ జిల్లా ఆసుపత్రిలోని నవజాత శిశువుల ప్రత్యేక సంరక్షణా విభాగం, విమ్సార్ బుర్లా నియోనేటల్ కేర్ యూనిట్, బెంగుళూరులోని నిమ్హాన్స్, ఆ తరువాత భుబనేశ్వర్‌లోని ఎయిమ్స్. ఎయిమ్స్‌లో ఒక పీడియాట్రిక్ ప్రొఫెసర్ మా బాబు చూపు దెబ్బ తిన్నదని, సంబంధిత నరాలు తిరిగి బాగుచేయలేని స్థితిలో ఉండవచ్చని చెప్పారు. మమ్మల్ని ఎల్విపిఇఐ భుబనేశ్వర్‌లో డా వివేక్ వార్కాడ్ వద్దకు పంపారు.

ఎల్విపిఇఐలో డా వార్కాడ్ శస్త్రచికిత్స చేసారు. ఆ తరువాత వివిధ వస్తువులు, రంగుల లైట్లు మరియు బంతులు మొదలైనవాటితో "దృష్టి పునరావాసం" సూచించారు. దానిని మేము క్రమబద్ధంగా చేస్తున్నాము. ప్రస్తుతం మా బాబు తన తండ్రిని, తల్లిని, ఇతరులను దృష్టి మరియు శబ్దాలనుపయోగించి గుర్తించగలుగుతున్నాడు. 10 మీటర్ల దూరం నుంచి కూడా ప్రాథమిక రంగులను, సాధారణ జంతువులు మరియు పక్షులను గుర్తించగలుగుతున్నాడు. మా బాబు ప్రపంచంలోని రంగులు మరియు దృశ్యాలను చూడగలుగుతున్నందుకు మేము భగవంతునికి, ఎల్విపిఇఐకి, ముఖ్యంగా డా వార్కాడ్‌కి ఋణపడి ఉన్నాము.

నిరుపమ మరియు తన్మయకుమార్ పాణిగ్రాహి
ఆశీర్బాద్ పాణిగ్రాహి తల్లిదండ్రులు

నాకు 67 సంవత్సరాలు. నేను పశ్చిమ బెంగాల్ హౌరా నుంచి వచ్చాను. కార్నియా గ్రాఫ్టింగ్ కొరకు డా వీరేంద్ర సాంగ్వాన్ నాకు 2016 ఆగస్ట్ 28వ తేదీన శస్త్రచికిత్స చేసారు. పరీక్ష రోజున నన్ను ఆప్టోమెట్రిస్ట్ దీపాలీ ఛాయా పిలిచారు. నా అద్దాల పవరును సరిచూడటానికి పరీక్ష చేసినంతసేపూ ఆమె "మీకు ఇది సరిగ్గా ఉన్నదా లేక ముందుది బాగున్నదా?" అని పదేపదే అడుగుతూ శ్రద్ధ తీసుకున్నది. నాకు సాధ్యమైనంత స్పష్టంగా కనపడటానికి చేస్తున్న ప్రయత్నంలో ఆమె నిజాయితీకి నేను ఎంతో ప్రభావితుడనయ్యాను. ఆమె చాలా మర్యాదగా, హుందాగా, సహాయకారిగా ఉన్నది. భగవంతుడు ఆమెను ఆశీర్వదించుగాక! పేషంట్ కేర్ కౌన్సిలర్ శివకన్య మరియు ఫ్రంట్ డెస్క్ కౌన్సిలర్ ఎన్ విజయ గార్ల సేవలకు కృతజ్ఞతలు తెలుపకపోతే నేను నా కర్తవ్యంలో విఫలమైనట్లే.

అంకితభావమున్న మీ సిబ్బంది జీవితాలు విజయవంతమవాలని, మీ గౌరవనీయమైన సంస్థకు వారు కీర్తిని తేవాలని నేను ఆకాంక్షిస్తున్నాను.

– బిశ్వబ్రత బాధురి